# హావెల్స్ నుంచి అత్యాధునిక ఎయిర్ కూలర్లు

**హైదరాబాద్ :** గృహోపకరణాలు, ఎలక్ట్రికల్, విద్యుత్ ఉపకరణాల రంగంలో పేరొందిన హావెల్స్ ఇండియా లిమిటెడ్ తాజాగా ఎయిర్ కూలర్ల విభాగంలోకి ప్రవేశించింది.



కూల్ ఎయిర్ అత్యాధునికమైన, ఆకర్షణీయమైన డిజైన్‌ల సమ్మేళనంతో కూడిన ఉత్పాదనను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. వేసవి కాలంలో మండే ఎండల నుంచి ఉపశమనం అందించేలా ఈ ఉత్పాదన రూపుదిద్దుకుంది. దీని ధర రూ.11,995 ఉంది. పర్యావరణ స్నేహపూర్వక, ఇంధన ఆదా ఉత్పాదనలను అందించడం హావెల్స్ కార్యాచరణగా ఉంది. అందుకు అనుగుణంగానే నూతన ఉత్పాదన కూల్ ఎయిర్ రూపుదిద్దుకుంది. పర్యావరణ స్నేహపూర్వక ఫైబర్ మెటీరియల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు, పటిష్టమైన హైడ్రోఫిలిక్ డిజైన్ వీటిలో ఉన్నాయి. దుమ్ము, ధూళిని గ్రహించుకొని గాలిని పరిశు ద్ధం చేసేందుకు దీనిలోని వాటర్ ఫిల్ట్ర్, వాటర్ స్ప్రే సిస్టం తోడ్పడుతాయి.